
RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

వరంగల్ | శుక్రవారం | పేజీలు : 4
సంపుటి : 3, సంచిక : 234 | ఆగస్టు 15, 2025 | వెల : రూ.3-00



కృష్టాష్టమి వేడుకల్లో చిన్నారులదే ప్రత్యేక ఆకర్షణ. కాగా, ఆ సందడిని మరింత ఘనంగా పదిమందికి తెలిసేలా, పలువురికి సంతోషం కలిగేలా చేసేందుకు 'వేద న్యూస్' అవకాశమిస్తున్నది. శ్రీకృష్ణుడు, గోపికల మాదిరిగా ఆయా వేషధారణలో అలంకరించిన మీ చిన్నారుల చక్కటి ఫొటోలను పంపిస్తే.. శ్రీకృష్ణజన్మాష్టమి నాడు 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో ప్రత్యేకంగా ప్రచురిస్తాం. ప్రజలు తమ చిన్నారుల ఫొటోలను 97019 20379 నంబర్‌కు పంపించగలరు. ఫొటోల ఎంపికలో 'వేద న్యూస్' టీమ్‌దే తుది నిర్ణయం.

- ప్రకృతిలోని సహజ సంపదను..
- గుట్టలు గుటుక్కు మనిపిస్తున్నా.. సడీ సప్పుడు లేదు!
- క్వారీ, క్రషర్లతో.. రిజర్వాయర్‌కు పొంచిన ప్రమాదం
- దేవాదుల ప్రాజెక్టులో కీలకమైన ధర్మసాగర్ ఎత్తిపోతల పథకంపై పట్టింపు లేదా?
- ప్రకృతిని ఆదాయ వనరుగా చూడకూడదు

: పర్యావరణవేత్తలు, నిపుణులు



# కొల్లగొడుతున్నారు!

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి:**

ప్రకృతిలోని సహజ సంపదను కొల్లగొడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. సదరు చర్యల వల్ల ఓరుగల్లు ప్రజలకు తాగు నీరు, రైతులకు సాగు నీరు అందించే ఓ రిజర్వాయర్‌కు ప్రమాదం పొంచి ఉన్నా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల పరిధిలోని ధర్మసాగర్ ఎత్తిపోతల పథకం ద్వారా ఓరుగల్లుకు డ్రింకింగ్ వాటర్, ఫార్మర్స్‌కు సాగు నీరు అందుతున్నాయి. ఈ రిజర్వాయర్‌కు చుట్టపక్కల ఉన్న గుట్టలు ఆనకట్ట మాదిరిగా అడ్డుకట్ట ఉండి.. బలమైన రక్షణ కవచంలా ఉన్నాయి. కాగా, ఆ రక్షణ వలయానికి తూట్లు పడుతున్నా కనీసం పట్టించుకునే వారు కరువయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- పేల్చివేతలతో భూమి లోపల ప్రకంపనలు**

ధర్మసాగర్ రిజర్వాయర్‌కు అతి సమీపంలోనే క్వారీలు, క్రషర్లకు ఆఫీసర్లు పర్మిషన్స్ ఇవ్వడంతో..ఆయా క్వారీ, క్రషర్ల నిర్వాహకులు గుట్టలను గుటుక్కుమనిపిస్తున్నారు. ప్రకృతిలోని సహజ సంపదను కొల్లగొడుతున్నారు. బాంబులతో గుట్టలను పేల్చివేస్తూ..పగలు, రాత్రి అనే తేడా లేకుండా పనులు కొనసాగి స్తున్నారు. పనులు ఇలానే

మిగతా 2వ పేజీలో..





## వెంకటరమణకు బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు

- అంబేద్కర్ ఎక్స్‌లెన్స్ అవార్డ్స్‌లో భాగంగా ప్రదానం
- ఇండిపెండెన్స్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా అందజేసిన హ్యూమన్ రైట్స్ కౌన్సిల్

**వేద న్యూస్, ఎల్కతుర్తి:**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలకేంద్రానికి చెందిన యువకుడికి బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు వచ్చింది. సేవా విభాగంలో సదరు యువకుడు అందించిన సేవలకు అవార్డుతో పాటు సర్టిఫికెట్‌ను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారు గురువారం హైదరాబాద్‌లో అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వారు ఎల్కతుర్తికి చెందిన యువకుడు అంచనగిరి వెంకటరమణ మానవతా దృక్పథంతో చేసిన సేవలను గుర్తిస్తూ అవార్డును ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత భవన్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డుతో పాటు సర్టిఫికెట్‌ను అందజేశారు. సమాజ శ్రేయస్సు కోసం వెంకటరమణ చేసిన సేవలను అభినందించారు. భవిష్యత్తులోనూ సేవలను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

### రూ.20 లక్షల విలువైన

## అక్రమ స్టాక్ సీజ్

- ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ షాపులపై ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ దాడులు

**వేద న్యూస్, ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పొత్తూరులోని ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ షాపులపై ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఒకే సారి గురువారం గ్రామంలోని శ్రీరామ ఫర్టిలైజర్స్, ఫెస్టీసీడ్స్, చంద్రశేఖర్ ఫెర్టిలైజర్ అండ్ ఫెస్టీసీడ్స్, శ్రీనివాస, రాజరాజేశ్వర దుకాణాలలో తనిఖీలు చేపట్టారు. మండలంలో తీవ్రంగా యూరియా కొరత ఏర్పడుతున్నదని రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ఈ మెరుపు దాడులతో ఒక్క సారిగా ఎరువుల దుకాణాలలో అలజడి నెలకొంది. గ్రామంలో డీసీఎంఎస్ గోదాంలను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రైవేటు డీలర్లకు సంబంధించిన గోదాంలలో, షాపులలో రోజువారీకి సంబంధించిన స్టాక్‌కు భిన్నంగా ఉన్నట్లు గుర్తించారు. అదే విధంగా అక్రమంగా నిల్వ ఉంచిన

మిగతా 3వ పేజీలో..

## ఆఫీసర్లు పటిష్ట చర్యలు తీసుకోవాలి

- భారీ వర్షాల నేపథ్యంలో..:మంత్రి పొంగులేటి

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**



వాతావరణ శాఖ సూచనల ప్రకారం రాష్ట్రంలో అల్పపీడనం వల్ల కురిసే భారీ నుంచి అతి భారీ వర్షాల వల్ల ఎక్కడ ప్రాణ నష్టం సంభవించకుండా అధికారులు చర్యలు తీసుకో వాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆయన హైదరాబాద్ సచివాలయం నుంచి గురువారం భారీ వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యూరి యా నిల్వల పై సీఎస్ కే. రామ కృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..2 రోజుల నుంచి భారీ నుంచి అతి భారీ వర్షాలు రాష్ట్రంలోనే కొన్ని ప్రాంతాలలో కురుస్తున్నాయని చెప్పారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వరదల సమయంలో నష్ట నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు.


వరద పరిస్థితుల పై ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు సమీక్షిస్తు న్నారని, ప్రజలకు ఎక్కడ ఆస్తి నష్టం ప్రాణ నష్టం జర్గకుండా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వరద సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు ముందస్తుగా రూ.కోటిని ప్రభుత్వం విడుదల చేసిందని, అవసరమైతే మరిన్ని నిధులు కూడా

మిగతా 2వ పేజీలో..

### హత్యాయత్నం కేసులో

## నిందితులకు జైలు శిక్ష

**వేద న్యూస్, వేములవాడ:**



హత్యాయత్నం కేసులో ఆరుగురు నిందుతులకు ఐదేండ్ల జైలు శిక్ష, రూ.500 జరిమాన విధిస్తూ అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాధవ్ గురువారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ టౌన్ సీఐ వీరప్రసాద్ తెలిపారు. చంద్రగిరి గ్రామానికి చెందిన ముత్త శరత్‌పై 2020, డిసెంబర్ 25న అదే గ్రామానికి చెందిన దేశావేని లింగయ్య, దేశవేని కనకరాజు, దేశవేని శ్రీనివాస్, దేశవేని కనకవ్వ, దేశవేని సరోజన, చోక్కల్ల తిరుమల్లు భూమి విషయంలోని పాత గొడవలు మనసులో పెట్టుకుని దాడి చేశారు. బాధితుడు శరత్‌కు తీవ్ర గాయం కాగా, చికిత్స నిమిత్తం సిరిసిల్ల హాస్పిటల్‌కు తరలించారు.

మిగతా 3వ పేజీలో..

## కమలాపూర్‌లో చిమ్మ చీకట్లు!

వెలగని వీధి దీపాలు - ఇండ్లకు వెళ్లాలంటే వణుకుతున్న కాలనీవాసులు - ఆఫీసర్ల దృష్టికి తీసుకెళ్లినా స్పందించని వైనం

**వేద న్యూస్, కమలాపూర్:**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలకేంద్రంలోని కాలనీలన్నీ పూర్తిగా చీకటిలో కూరుకుపోయాయి. వీధిదీపాలు వెలగట్లేదని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు వారు పరిష్కారం చూపట్లేదని స్థానికులు ఆరోపిస్త్తున్నారు. రాత్రిపూట ఏ కాలనీ చూసిన కాలనీ అంతా పూర్తిగా చీకటితో నిండి ఉంటున్నది.ఇక ప్రజలు తమ ఇండ్లకు నైట్ టైమ్‌లో వెళ్లాలంటే భయంతో వణికిపోతున్న పరిస్థితి నెలకొంది. కాలనీ వీధి దీపాల సంగతి ఇలా ఉంటే..హుజురాబాద్-పరకాల ప్రధాన రహదారి డివైడర్‌పై ఉన్న లైట్లు అయితే సగం కూడా వెలగట్లేదు. గతంలో ఇదే ప్రధాన రహదారిపై ఒక వ్యక్తి యాక్సిడెంట్ అయి మరణించాడు. పూర్తిగా చీకటిగా ఉండి రోడ్డు పక్కకు ఉన్న వ్యక్తి కనిపించక వెనకాల నుంచి వచ్చిన వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఓ వ్యక్తి మృతి చెందారు. మరిన్ని ప్రమాదాలు జరిగి మరో ప్రాణం పోకముందే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. సంబంధిత ఆఫీసర్లు స్పందించి ప్రధాన రహదారి వెంట ఉన్న లైట్లు వెలిగేలా చేసి వాహనదారులకు, అలాగే కాలనీలకు సంబంధించిన వీధిలైట్లను పూర్తిగా ఏర్పాటుచేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.



# కొల్లగొడుతున్నారు!



కొనసా..గితే రిజర్వా యర్‌కు అతి సమీపంలోనే ఉన్న గుట్టలు మటుమా యమయ్యే పరిస్థితి సైతం నెలకొ నవచ్చునని, రిజర్వాయర్‌కు అత్యంత సమీపంలోనే క్వారీ, క్రషర్లు కొనసా గుతున్న క్రమంలో భూగర్భజలాల ఊటలు.. భూమి లోపల నుంచి గుట్టల కింద నుంచి లోతుకు వెళ్లిపో వచ్చుని.. లేదా రిజర్వాయర్ రక్షణకే ప్రమాదం పొంచి ఉండవచ్చని పర్యావ రణవేత్తలు, నిపుణులు అభిప్రాయపడు తున్నారు. క్వారీలు, క్రషర్లకు అనుమతి ఇవ్వడాన్ని.. ఆఫీసర్లు సర్కారుకు ఆదాయమార్గంగా భావించి పర్మిషన్లు ఇస్తున్నారు. కానీ, ఆయా నిర్వాహకులు సహజ సంపదను నిబంధనలకు మించి తోడేస్తున్నారని పేర్కొంటు న్నారు!. గుట్టలు పర్యావరణంలోని సహజ సంపదని, దానిని కొల్లగొడితే జరిగే నష్టానికి ఎవరు బాధ్యులని అడుగుతున్నారు. సమీప భవిష్యత్తులో చుట్టు పక్కల గ్రామాల రైతాంగానికి, ప్రజలు తీవ్ర ముప్పు పొంచి ఉన్నదని వివరిస్తున్నారు. క్వారీలు, క్రషర్ల అనుమతులు రద్దు చేయాలని స్థానికులు సైతం కోరుతున్నారు. గుట్టలను బ్లాస్ట్ చేస్తున్న సమయంలో ప్రకంపనలు భూమి లోపల మాత్రమే కాకుండా చుట్టు పక్కల కి.మీ. మేర వ్యాపించి.. ఇతర ఆవాసాలపైనా ప్రభావం పడుతున్నదని చెబుతున్నారు.

**– బాహాటంగానే బ్లాస్టింగులు**

సదరు క్వారీలో బహిరంగంగానే బ్లాస్టింగులను కనీస రక్షణ చర్యలు చేపట్టకుండా చేపడుతున్నారని స్థానిక దేవునూరు వాసులు పేర్కొంటున్నారు. రిజర్వాయర్‌కు అతి దగ్గరలో పేలుళ్లు సంభవించడం వల్ల సమీప గ్రామాలతో పాటు ముఖ్యంగా రిజర్వాయర్‌కు చాలా ప్రమాదం పొంచి ఉన్నదని పలువురు చెబు తున్నారు. బ్లాస్టింగుల వల్ల గతంలో పలువురికి గాయాలు సైతం అయ్యాయి. క్వారీ, క్రషర్లకు పర్మిషన్లు ఇవ్వడం వల్ల సదరు నిర్వాహకులు తమ స్వార్థం కోసం ప్రకృతిని చెరబ డుతున్నారని వివరిస్తున్నారు. జిల్లా కలెక్టర్, జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు ఈ క్వారీ అనుమతి విషయమై పునరాలోచించాలని, ప్రకృతిలోని ప్రాణకోటికి విఘాతం కలిగించేలా చర్యలు చేపడుతున్న సదరు పర్మిషన్లను రద్దు చేయాలని ప్రజలు రిక్వెస్టు చేస్తున్నారు. అనుమతిని మించి ప్రకృతిని విధ్వంసం చేస్తున్నా ఉదాసీన వైఖరితో వ్యవహరించకూడదని, తగు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

# ఆఫీసర్లు పటిష్ట చర్యలు తీసుకోవాలి

విడుదల చేస్తామని చెప్పారు. వరదల వల్ల నష్టపోయిన ప్రజలకు పరిహారం అందించేందుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని వెల్లడించారు. వరద సహాయక చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం పూర్తిస్థాయిలో తీసుకోవాలని ఆదేశించారు. సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, వాతావరణ శాఖ సూచన ప్రకారం తూర్పు, దక్షిణ ప్రాంతాలలో రెడ్ అలర్ట్ జారీ చేసిందని చెప్పారు. మిగిలిన ప్రాంతాలలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపిందని వెల్లడించారు. వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లాలో కలెక్టర్ వద్ద ఉన్న డిజాస్టర్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సీఎస్ సూచించారు. వరద అంచనా వేస్తూ, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. ప్రజల అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు. సమావేశంలో సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాబాయి జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ అమర్‌గౌడ్ ఔదార్యం

**– మధ్యాహ్న భోజనానికి స్టూడెంట్స్‌కు 30 ప్లేట్స్ పంపిణీ**




**వేద న్యూస్, ఇల్లంతకుంట:**

ఇల్లంతకుంట మండల పరిధిలోని కందికట్కూర్ గ్రామంలోఎస్సీ కాలనీ రైలు బడి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్ గురువారం ప్లేట్లు అందజేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి 30 ప్లేట్స్, ఆటల పోటీలకు సంబంధించి రూ.2 వేలు విలువైన బహుమతులు అందజేశారు. నారాయణ ఫౌండేషన్ కరీంనగర్ వారు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత ఐడీ కార్డ్స్ అందజేశారు. అమర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు. ఉన్నతమైన కార్యక్రమాలను చేస్తున్నారని, విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా స్కూల్ ఉందని కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు, నారాయణ ఫౌండేషన్ బాధ్యులు ప్రదీప్ అంగన్వాడీ టీచర్ లక్ష్మి, బాబు, పరశురాం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

**– క్షేత్రస్థాయిలో కలెక్టర్ ఇన్‌స్పెక్షన్**

**వేద న్యూస్, వరంగల్:**



స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా కేంద్రం లోని ఖిలా వరంగల్ ఖుష్ మహల్‌లో నిర్వహిం చనున్న అధికారిక కార్యక్రమాల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద డిసిపి లు అంకిత్ కుమార్, షేక్ సలిమా, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి లతో కలిసి గురువారం స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ పందిరులు, మైదాన సదుపాయాలు, వేదిక ఏర్పాటు, గ్యాలరీలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుధ్యం, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. సంబంధిత శాఖల అధికారులతో ప్రతి అంశాన్ని శ్రద్ధగా సమీక్షించి, సమర్థవంతమైన నిర్వహణకు పలు సూచనలు చేశారు. స్వాతంత్ర దినోత్సవం ప్రతి ఒక్కరికి గర్వకారణమైన రోజని, ఈ వేడుకలు భద్రతా ప్రమాణాలు పాటిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలగకుండా నిర్వహించాలని అధికారులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొననున్న విద్యార్థులకు తాగునీరు, వైద్య సహాయం, వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యఅతిథుల కోసం ప్రత్యేక కూర్చోవడం, శబ్ద వ్యవస్థ, జాతీయ జెండా ఆవిష్కరణకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు. వేదిక సమీపంలోని ట్రాఫిక్, పార్కింగ్ ఏర్పాట్లను కూడా పరిశీలించిన కలెక్టర్ స్థానిక పోలీసు మరియు ట్రాఫిక్ అధికారులతో చర్చించి తగిన మార్గదర్శకాలను జారీ చేశారు. పరిశీలనలో ఏసీపీ శుభం, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీవో సత్యపాల్ రేడిసి, మున్సిపల్ పోలీసు ఉన్నతాధికారులు, విద్యుత్, విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# సీతారాములను దర్శించుకున్న భాస్కర్

**వేద న్యూస్, ఇల్లందకుంట:**

అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇల్లందకుంట సీతారామచంద్ర స్వామి వారిని తెలంగాణ రైతు రక్షణ సమితి(టీ ఆర్ ఆర్ ఎస్) హనుమకొండ, కరీంనగర్ జిల్లాల అధ్యక్షుడు హింగే భాస్కర్ గురువారం దర్శించుకున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నట్టు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయనకు సీతారామచంద్రస్వామి ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు శాలువా తో సత్కరించి.. స్వామివారి ప్రతిమను బహూకరించారు. కార్యక్రమంలో టెంకురాల శ్రీధర్, తుమ్మనపల్లె రాజేందర్, హింగే రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యలపై ప్రణవ్‌కు వినతి

**– పరిష్కరించాలని కోరిన కాంగ్రెస్ కార్యకర్త మద్దుల ప్రశాంత్**

**వేద న్యూస్, హుజూరాబాద్ ప్రతినిధి:**



వీణవంక మండల పరిధిలోని లస్మక్కపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆ గ్రామ కాంగ్రెస్ కార్యకర్త మద్దుల ప్రశాంత్ పటేల్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ను కలిశారు. గురువారం ఆయనకు వినతి పత్రం సమర్పించారు. సమస్యలను పరిష్కరించాలని కోరారు. గ్రామంలో పలు చోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలతో పాటు సెంట్రల్ లైటింగ్, బోరు వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలని విన్నవించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే ప్రజా సమస్యలకు పరిష్కారం దొరకుతుందని, త్వరలో గ్రామ అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని యువనాయకుడు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రణవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎగరనుందని, గ్రామాలు అభివృద్ధి దిశగా ముందుకెళ్తాయని ప్రశాంత్ పేర్కొన్నారు.

# పునరావాస కేంద్రంలో ఫుడ్ పంపిణీ

**వేద న్యూస్, వరంగల్:**



గత రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జీడబ్ల్యూఎంసీ 29వ డివిజన్‌లోని పునరావాస కేంద్రంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు ఉంటున్నారు. వారికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి ఆదేశానుసారం స్థానిక యువత సహాయంతో పాలు, పండ్లు, బిస్కెట్లు అందించి మధ్యాహ్న భోజన ఏర్పాట్లు గురువారం చేసినట్టు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణచందర్ తెలిపారు. కార్యక్రమంలో హస్తం పార్టీ పార్లమెంట్ సోషల్ మీడియా ఇన్‌చార్జి నేహాల్, డివిజన్ సోషల్ మీడియా ఇన్‌చార్జి బాలకృష్ణ, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రోషన్ గైక్వాడ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ చెరువు మత్తడి పరిశీలన



**వేద న్యూస్, వరంగల్:**

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి సంగెం మండలంలోని ఏలుగూరు రంగంపేట చెరువు మత్తడిని పరిశీలించారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. చెరువు నీటి నిల్వ, మత్తడి పరిస్థితి, నీటి ప్రవాహక మార్గాల గురించి అధికారులు అడిగి తెలుసుకుని.. మత్తడిలో బలహీనమైన ప్రాంతాలు, గండి ప్రమాదాలు ఏర్పడే అవకాశాలపై అధికారులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని సూచించారు.

జల వనరుల పరిరక్షణతో పాటు ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని చెప్పారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి మత్తడి వెంట నడుచుకుంటూ కలెక్టర్ పలు కీలక ప్రాంతాలను పరిశీలించారు. మత్తడి ప్రవహిస్తున్నందున కట్టపై ఎలాంటి వాహనాలు ప్రజలు నడవకుండా, పిల్లలు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రైల్వే ట్రాక్ అండర్ పాస్ వద్ద వరద నీటి నిల్వను, రిటైనింగ్ వాల్స్ లను, స్లాబ్, మురుగు నీటిని కలెక్టర్ పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా రైల్వే అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సునీత, డి ఈ గణేష్ జే ఈ హమీద్ తదితరులున్నారు.

# 'ఉత్సవం'లా ఈవెంట్స్

**- వినూత్న శైలిలో సెలబ్రేషన్స్ 'బృందావనం' స్పెషాలిటీ**

**- ప్రజలు కోరిన రీతిలో చక్కగా ఈవెంట్స్ నిర్వహణ**

**- అన్ని శుభకార్యాలు ఏ బృందావనం ఈవెంట్స్**





**వేద న్యూస్, జమ్మికుంట:**

ప్రతీ ఈవెంట్‌ను ఉత్సవంలా.. వినూత్న శైలిలో ప్రజలు కోరిన రీతిలో 'బృందావనం ఈవెంట్స్' వారు నిర్వహిస్తున్నారు. ఈవెంట్స్ నిర్వహణలో సుమారు 8 ఏండ్లకు పైగా అనుభవం కలిగిన నిర్వాహకులు వై.శ్రీనాథ్.. ఇప్పటి వరకు చాలా శుభకార్యాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణవాసులు, సమీప పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆయన తన ఆఫీసును జమ్మికుంట పట్టణంలోని మురళీ థియేటర్ ఎదురుగా ఇటీవల ప్రారంభించారు. 24/7 ప్రజలకు అందుబాటులో ఉంటూ.. జనం ప్రతీ ఈవెంట్‌ను వేడుకలా సెలబ్రేట్ చేయడానికి రెడీగా ఉన్నట్టు శ్రీనాథ్ వెల్లడించారు.

**- అందరు ఆదరించేలా ఏర్పాట్లు**

వేడుకల్లో సంప్రదాయతకు ఆధునికతను జోడించి అందరినీ ఆకట్టుకునేలా జాగ్రత్త వహిస్తున్నారు.

%వ%-తరం యువతను ఆకట్టుకునేలా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వినియోగదారుల ఆలోచన, సూచన మేరకు తగు రీతిలో బడ్జెట్ డిసైడ్ చేసుకుని వారు కోరిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వారి బడ్జెట్ పరిధిలోనే చక్కటి ఏర్పాట్లు చేసి వారి మెప్పు పొందుతున్నారు. పాండాస్, హౌజ్ లైటింగ్, హల్దీ మంగళ స్నానాలు, గుర్రపు బగ్గీలు, లైటింగ్, రష్యన్ భామలతో వెల్‌కమ్, డిఫరెంట్ ఎంట్రీ కాన్సెప్ట్ తదితరాలన్నింటినీ 'బృందావనం ఈవెంట్స్' వారు చేపడుతున్నారు.

**- వేడుక.. పది కాలాల పాటు గుర్తుండేలా ఈవెంట్స్ నిర్వహణ : నిర్వాహకులు శ్రీనాథ్**

ప్రతీ ఒక్కరి జీవితంలో జరిగే ఈవెంట్స్‌ను ఉత్సవంలా సెలబ్రేట్ చేసి ఆ మధుర క్షణాలను తమ మదిలో వారు పదిలపరుచుకునే విధంగా వైభవోపేతంగా వేడుకలు నిర్వహిస్తాం. బడ్జెట్‌ను బట్టి వారు కోరిన రీతిలో అన్ని ఏర్పాట్లు చేస్తాం. ఏ టు జెడ్ అన్ని రకాల ఏర్పాట్లు చేయడం బృందావనం ఈవెంట్స్ స్పెషాలిటీ.. ప్రతీ ఒక్కరి జీవితంలో ఉండే మధుర క్షణాలను, ముఖ్యంగా వేడుకలను పదికాలాల పాటు గుర్తుండిపోయేలా చక్కగా ఈవెంట్స్ నిర్వహించడమే మా లక్ష్యం. ఏదైనా ఫ్యామిలీ ఫంక్షన్స్ లేదా ఈవెంట్స్‌ను ఉత్సవంలా 'బృందావనం ఈవెంట్స్' ఆధ్వర్యంలో నిర్వహించుకోవాలనుకునే వారు 99498 81130 ఫోన్ నంబర్‌ను సంప్రదించొచ్చు.

# కేయూ దూర విద్యలో కొత్త కోర్సులు

**వేద న్యూస్, హన్మకొండ:**

కాకతీయ యూనివర్సిటీ దూర విద్యా విధానంలో ఈ విద్య సంవత్సరం నుండి కొత్తగా డిప్లొమా కోర్సులతో పాటు సర్టిఫికెట్ కోర్సులను నూతనంగా ప్రారంభించనున్నట్లు స్టాండింగ్ కౌన్సిల్ ఛైర్మన్ ప్రొఫెసర్ దినేష్ కుమార్ వెల్లడించారు. ఈ మేరకు స్టాండింగ్ కౌన్సిల్ దూర విద్య విధానం లో పలు నూతన కోర్సుల ప్రారంభానికి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ అమోదం తెలిపిందని, తద్వారా ఈ ఏడాది నుండి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లాంగ్వేజెస్,హ్యూమన్ వాల్యూస్ లాంటి తదితర మరిన్నీ నూతన కోర్సులు విద్యార్థులకు అందుబాటులోకి రానున్నాయని చెప్పారు. ఇప్పుడున్న మేటి సాంకేతికతకు అనుగుణంగా పోటీ పరీక్షల్లో యువత భవిష్యత్తు ముందుకు సాగడానికి ఈ కోర్సులు దోహదపడతాయని ఉపోద్ఘాటించారు.

# హత్యాయత్నం కేసులో నిందితులకు జైలు శిక్ష

ఘటనపై వేములవాడ పోలీస్ స్టేషన్‌లో శరత్ తండ్రి ఎల్లయ్య ఫిర్యాదు చేయగా, అప్పటి సీఐ వెంకటేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, సిఎంఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, కానిస్టేబుల్ మధుసూదన్, కోర్టు కానిస్టేబుల్ సురేశ్‌లు కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరఫున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గౌరు రాజీ రెడ్డి వాదించగా, కేసు పూర్వపరాలను పరిశీలించిన అసిస్టెంట్ సెషన్ కోర్టు న్యాయమూర్తి అజేయ్ కుమార్ జాదవ్.. ఆరుగురు నిందితులకు ఐదేండ్ల జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించారు. పైకేసులో నింధితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి విచారణ అధికారులు సీఐ వెంకటేష్, ప్రస్తుత సీఐ వీరప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజీ రెడ్డి,సిఎంఎస్ ఎస్.ఐ రవీంద్రనాయుడు, సిఎంఎస్ కానిస్టేబుల్ మధుసుదన్, కోర్ట్ కానిస్టేబుల్ సురేష్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

## - మెప్మా ఆర్పీలు

**వేద న్యూస్, మెట్ పల్లి ప్రతినిధి:**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పట్టణ మున్సిపల్ కార్యాలయ మెప్మా విభాగంలో పనిచేస్తున్న ఆర్పీలకు మార్చి 2025 నుండి ఆగస్టు నెల వరకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని, మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ..నిత్యం మహిళా సంఘాలను బలోపేతం చేస్తూ వారిలో ఆర్థిక పురోగతిని సాధించడంలో శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వానికి అవసరమైన అన్ని రకాల సర్వేలను నిర్వహించి సమగ్రమైన పూర్తి సమాచారాన్ని అందిస్తున్నామని వివరించారు. ప్రభుత్వ కార్యక్రమాలకు మహిళలను సమీకరించడంలో ప్రభుత్వ పథకాలకు అర్హులను అందించడంలో కీలకపాత్ర పోషిస్తూ.. ప్రభుత్వ ఉద్యోగుల కంటే ఎక్కువగా కష్టపడుతున్నప్పటికీ.. గుర్తింపు లేకపోగా శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని అధికారులకు విన్నవిస్తున్నట్లు తెలిపారు. అధికారులు చేస్తున్న ఒత్తిడి, వేధింపులు,వెట్టిచాకిరీల ను అరికట్టాలని,జీవో నెంబర్ 164 ప్రకారం వివిఎల్ఆర్,శ్రీనిధి లోకల్ బాడీ నిధుల నుండి ఆర్పీలకు గౌరవ వేతనాలు ఇవ్వాలనే నిబంధనలను తొలగించి సెర్ప్, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వివోఏ మాదిరిగా ప్రభుత్వ పరంగా ప్రత్యేక నిధులు కేటాయించి గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. గత ప్రభుత్వం అన్ని రంగాల వారికి 30% పిఆర్సి, అమలుచేసి ఆర్పీలకు మాత్రమే ఇవ్వలేదని తెలిపారు. సెర్ప్ వివోఏ మాదిరిగా మెప్మా ఆర్పి లకు పిఆర్సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్పిలందరికీ గుర్తింపు వచ్చే విధంగా ఒకే రకమైన డ్రెస్ కోడ్ ను అమలు చేయాలని, కచ్చితంగా పని గంటలను కల్పించి జాబు చార్టును విడుదల చేయాలని కోరుతున్నామన్నారు.ఆర్పీలకు 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించి,మూడు నెలలకు ఓసారి ఈసీల తీర్మానం రద్దు చేయాలని, గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో మెట్పల్లి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా )కు చెందిన ఆర్పిలు పాల్గొన్నారు.

# ఎందరో త్యాగాల ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం

## - ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంజుల

**వేద న్యూస్, నల్లగొండ ప్రత్యేక ప్రతినిధి :**



ఎందరో త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల అన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటం ఒక అలుపెరగని పోరాటమని, ఎందరో త్యాగాలకు ప్రతీక అని గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పాటుపడి.. ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు నివాళి అర్పించడం మన అందరి కనీస బాధ్యత అని పేర్కొన్నారు. దేశం మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# రూ.20 లక్షల విలువైన అక్రమ స్టాక్ సీజ్

రూ.19 లక్షలా 71 వేల 514 విలువ గల స్టాక్ మొత్తాన్ని సీజ్ చేసినట్టు తెలిపారు. రైతులకు అండగా నిల్వాల్సిన సమయంలో, ఎరువుల బస్తాలను ఎక్కువ మొత్తంలో రేటుకు అమ్ముతున్నారనే ఫిర్యాదులు పెద్ద ఎత్తున వచ్చినట్లు వారు వెల్లడించారు. ఎవరైన అక్రమంగా ఎరువుల బస్తా దాచిన, ఎక్కువ రేట్లకు అమ్మినా, కాలం చెల్లిన మందులను విక్రయించినా.. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ తహశీల్దార్ దినేష్, చంద్రారెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు అనిల్ కుమార్, వరున్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి ఎం.సురేష్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# హైమస్ట్ లైట్ ఏర్పాటుకు భూమి పూజ

**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**

ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నిధులతో సుమారు రూ.1,35,000 వ్యయంతో హైమస్ట్ లైట్ల ఏర్పాటుకు ఇబ్రహీంపట్నం మండల బీజేపీ అధ్యక్షుడు బాయి లింగారెడ్డి గురువారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలోని వివిధ గ్రామాల్లో పది దేవాలయాలలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటుకు ఎంపీ నిధులు మంజూరయ్యాయని వెల్లడించారు. కార్యక్రమంలో గ్రామ బీజేపీ శక్తి కేంద్రం ఇంచార్జ్ దగ్గుల అశోక్, నాయకులు డాక్టర్ వేముల శ్రీహరి, మధుర అన్వేష్, ఇబ్రహీంపట్నం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు మదనపల్లి జలంధర్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు గంగాధర్, సంతోష్, నారాయణ, సాగర్, గంగాధర్, నాగేష్, గంగాధర్, ప్రవీణ్, గంగాధర్, శేఖర్, రాజేశ్వర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు టై, బెల్ట్ వితరణ



**వేద న్యూస్, ఇబ్రహీంపట్నం:**

ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోత్తగా చేరిన విద్యార్థినీ విద్యార్థులకు పోనకంటి శైలజ రూ.15 వేలు విలువైన టై, బెల్ట్, ఐడీ కార్డులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ బాగా చదివి మంచి జ్ఞానాన్ని పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. తమ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, ఐడీ కార్డులు పంపిణీ చేసిన శైలజను ప్రధానోపాధ్యాయులు రాజేందర్, విజయ్ భాస్కర్‌లు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వామి, రమేష్, రజిత, నవత, ప్రవళిక, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎఫ్‌డీఎస్‌లో చేరికలు

**వేద న్యూస్, డెస్క్:**

అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య( ఏఐఎఫ్‌డీఎస్) నిజామాబాద్ జిల్లా బోధన్ డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కన్వీనర్ ఎండి మోసిన్ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. బోధన్ డివిజన్ పరిధిలో ఉన్న వివిధ విద్యార్థి సంఘాల నుండి పలువురు సమాఖ్యలో చేరారు. వారికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, రాష్ట్ర సహాయ కార్యదర్శి మాలోతు జబ్బర్ నాయక్ కండువాలు కప్పి సంఘంలోకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తున్నదని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయని విమర్శించారు. రూ.8 వేల కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షి ప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని కోరారు.



వేద న్యూస్

శుక్రవారం ఆగస్టు 15, 2025

# దేశభక్తి పెంపొందేలా..

- పోలీస్ ఆఫీసర్ పింగిళి వినూత్న ప్రయత్నం
- నేటికీ కొనసాగుతున్న నిత్య 'జన గణ మన' కార్యక్రమం
- ప్రతి రోజూ ఉదయం 8 గంటలకు జమ్మికుంట పట్టణంలో జాతీయ గీతాలాపన
- సేవా కార్యక్రమాల్లోనూ ముందు వరుసలో కాజీపేట ఏసీపీ పింగిళి ప్రశాంత్‌రెడ్డి



వేద న్యూస్, క్రైమ్ బ్యూరో/జమ్మికుంట:

విద్యార్థి దశలో మనం అందరం ప్రతి రోజూ జాతీయ గీతాన్ని పాఠశాలలో ఆలపిస్తాం. కానీ, ఆ దశ దాటిన తర్వాత మాత్రం జాతీయ గీత ఆలాపన క్రమంగా తగ్గుతోంది. పంద్రాగస్టు, జనవరి 26న రెండు సందర్భాల్లో మాత్రమే జెండా వందనం సందర్భంగా ఆలపిస్తుంటాం. అలా కాకుండా ప్రతి రోజూ జాతీయ గీతాన్ని ఆలపించాలనే ఉద్దేశంతో జమ్మికుంట పట్టణంలో నిత్య 'జన గణ మన' కార్యక్రమానికి అప్పటి సీఐ పింగిళి ప్రశాంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం కాజీపేట ఏసీపీగా ఆయన విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రజల్లో దేశభక్తిని పెంచేందుకు పోలీస్ అధికారి పింగిళి ప్రశాంత్‌రెడ్డి జాతీయ గీత ఆలాపన కార్యక్రమాన్ని ప్రారంభించగా, అది విజయవంతంగా నేటికీ కొనసాగుతోంది.

జమ్మికుంట పట్టణంలో నిత్య 'జనగణమన' కార్యక్రమాన్ని 2017 ఆగస్టు 15న అప్పటి జమ్మికుంట పట్టణ సీఐ పింగళి ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ వినూత్న ప్రోగ్రామ్‌తో జమ్మికుంట ఖ్యాతి ఎల్లలు దాటింది. జమ్మికుంటకు జిల్లాలు, రాష్ట్రాలు దాటి గుర్తింపు వచ్చింది. ప్రతి రోజూ ఉదయం 8 గంటలకు పట్టణంలో జాతీయ గీతాన్ని ఆలపించడం విధిగా నిర్వర్తించారు. జమ్మికుంట పట్టణంలో జాతీయ గీతాలాపన మొదలైన వెంటనే 59 సెకండ్ల పాటు పట్టణంలోని ప్రజలు ఎక్కడికక్కడే నిలబడి జాతీయ గీతాలాపన చేయడం ద్వారా పట్టణవాసుల్లో దేశభక్తి పెంపొందించే ప్రయత్నం చేశారు. ప్రశాంత్‌రెడ్డి జమ్మికుంట నుండి బదిలీపై వెళ్లినప్పటికీ ఇక్కడికి వస్తున్న పోలీసులు ఆ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నారు.

**– మదిలో మెదిలిన ఆలోచనకు రూపం**

అక్షరాస్యులతో పాటు నిరక్షరాస్యులకూ జాతీయ గీతాలాపన గురించి అవగాహన నిత్య 'జన గణ మన' కార్యక్రమం ద్వారా కలిగింది. పోలీస్ అధికారిగా తన విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తిస్తూనే జనంతో విస్తృతమైన సత్సంబంధాలు కలిగి..వారిని మంచి వైపు నడిపించేలా అడుగులు వేశారు పింగిళి ప్రశాంత్‌రెడ్డి. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించాలనే సదుద్దేశంతో నిత్య 'జన గణ మన' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తద్వారా జమ్మికుంట పట్టణం పేరును ఆదర్శ పట్టణాల జాబితాలో చేర్చి..జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ కీర్తి గడింపజేశారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. జాతీయ గీతాలాపనతో క్రమంగా క్రైం రేటు కూడా తగ్గిందని పోలీస్ అధికారి పింగిళి వెల్లడించారు. స్వాతంత్ర్యం రాక మునుపు నాలుగు గోడల మధ్య దొంగ చాటుగా బ్రిటీష్ వారి ఆంక్షల నేపథ్యంలో జాతీయ గీతాలాపన ఉండేది. ఇప్పుడు నడీ రోడ్డు మీద స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ జనం 'జాతీయ గీతం' ఆలపిస్తుంటే ప్రతి ఒక్కరి రోమాలు దేశ భక్తితో నిక్కబొడుచుకుని..నర నరాన జాతీయ భావం ఉప్పొంగేలా తన వంతు ప్రయత్నం పింగిళి చేశారు.

**– సేవా కార్యక్రమాల్లోనూ ముందున్న ఆఫీసర్**

పోలీస్ ఆఫీసర్ పింగిళి ప్రశాంత్‌రెడ్డి.."సొంత లాభం కొంత మానుకుని ఇరుగు వారి కోసం పాటు పడు..తోడు పడు" అనే వాక్యాలను ఆచరణలో పాటిస్తారు. 'పిరికెడు బియ్యం – పట్టెడన్నం(దోసిటి బియ్యం)', 'పుస్తకానికి పునర్జన్మ' అనే పేర్లతో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జమ్మికుంట పట్టణ పోలీస్ ఆఫీసర్‌గా పని చేసిన టైంలో విద్యా సంస్థల్లోని విద్యార్థుల చేత ప్రతి రోజూ దోసిటి బియ్యం తీసుకొచ్చి.. ఒక చోట కలెక్ట్ చేయించారు. ఒక నెల తర్వాత పోగైన ఆ బియ్యాన్ని విద్యార్థుల చేతనే అనాథలకు, అవసరమైన వారికి అందించారు. తద్వారా విద్యార్థుల హృదయ మనోఫలకాలపైన చిన్నతనం లోనే సేవా దృక్పథాన్ని నాటే ప్రయత్నం పింగిళి ఆచరణాత్మకంగా చేశారు. పౌరుల్లో దేశభక్తిని నింపుతూ..సేవా కార్యక్రమాలు చేపడుతూ..ఆదర్శ వంతమైన అధికారి బృహత్తర కార్యక్రమాలకు పింగిళి తన వంతు ప్రయత్నాలు చేశారు. జమ్మికుంట నిత్య జాతీయ గీతాలాపనను ఆదర్శంగా తీసుకుని..ఆ తర్వాత జగిత్యాల, గోదావరి ఖని, మెట్‌పల్లి, హర్యానాలోని బనక్‌పూర్, షోలాపూర్, జమ్మూ కశ్మీర్, కేరళ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి చోట్లలో నిత్య 'జన గణ మన' కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం విశేషం. ప్రస్తుతం కాజీపేట ఏసీపీగా విధులు నిర్వర్తిస్తున్న పింగిళి ప్రశాంత్‌రెడ్డి.. గ్రామ పోలీస్ అధికారులను నియమించి.. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. కాజీపేట ఏసీపీగానూ తనదైన మార్క్ వేసేలా ఆయన పని చేస్తున్నారు.



## ప్రభుత్వ భూములు స్వచ్ఛందంగా అప్పగించాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- కలెక్టర్, ఎస్పీ మహేష్ బీ గితే సమక్షంలో 4 ఎకరాల 2 గుంటల సర్కారీ భూమి అప్పగింత

**వేద న్యూస్, రాజన్న సిరిసిల్ల:**

జిల్లాలో ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారు స్వచ్ఛందంగా అప్పగించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపు నిచ్చారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో ప్రభుత్వ భూమిని ఓజ్జల లావణ్య భర్త ఓజ్జల రాములు జిల్లా ఎస్పీ మహేష్ బీగితే సమక్షంలో సరేండర్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ సిరిసిల్ల మండలం సర్దాపూర్ గ్రామానికి చెందిన ఓజ్జల లావణ్య భర్త ఓజ్జల రాములు సర్వే నంబర్ 61/47లో గల 4 ఎకరాల 2 గుంటల ప్రభుత్వ భూమి కబ్జా చేసుకుని.. సాగు చేసుకుంటున్నాడని ప్రభుత్వానికి తిరిగి అప్పగించడానికి నిర్ణయించారని కలెక్టర్ వివరించారు. జిల్లాలో ఎవరైనా భూ ఆక్రమణలకు పాల్పడి ఉంటే.. సదరు భూమిని ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించాలని, ఈ భూములను పేద ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తామని, పేద ప్రజలకు ఇంటి పట్టాల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు వినియోగిస్తామని కలెక్టర్ వెల్లడించారు.

## కిష్టంపేట గ్రామంలో 'కమ్యూనిటీ కాంటాక్ట్' అవగాహన




**వేద న్యూస్, చందుర్తి:**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కిష్టంపేట గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ అవగాహన కార్యక్రమం ఎస్ఐ రమేశ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు సీసీ కెమెరాల ప్రాధాన్యం, డయల్ 100 వినియోగం, మహిళా భద్రత, సైబర్ భద్రతా సూచనలు, 1930 సైబర్ హెల్ప్‌లైన్, సంచార్ సాథి వెబ్‌పోర్టల్, సీఈఐఆర్ పోర్టల్ తదితర అంశాలను వివరించారు. అలాగే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, మహిళా హెల్ప్‌లైన్ 181, ఫైర్ సర్వీసెస్ 101, మాదక ద్రవ్యాల ముప్పు, ట్రాఫిక్ రూల్స్, మోసపూరిత కాల్స్/ఓటీపీ మోసాల నివారణ, సోషల్ మీడియా జాగ్రత్తలు, సందేహాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం వంటి విషయాలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు చురుకుగా పాల్గొన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరిన్ని కొనసాగిస్తామని పోలీసులు హామీ ఇచ్చారు.

## త్రివర్ణ రంగులతో తినుబండారాల తయారీ భేష్

- నగర మేయర్ గుండు సుధారాణి
- బల్దియాలో 'హర్ గర్ తిరంగా.. హర్ గర్ స్వచ్ఛత' కార్యక్రమం
- డీఆర్‌సీసీ ఆపరేటర్స్‌కు నగర ప్రథమ పౌరురాలి అభినందన

**వేద న్యూస్, వరంగల్:**





త్రివర్ణ రంగులతో తినుబండారాల తయారీ భేష్ అని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. హర్ గర్ తిరంగా హర్ గర్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా జీడబ్ల్యూఎంసీ, ఐటీసీ వావ్, ఈ శ్రీ ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో బల్దియా ప్రధాన కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో మేయర్ పాల్గొని డిఆర్‌సిసి సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా పొడి వనరుల సేకరణ కేంద్రం (డి ఆర్ సి సి) ఆపరేటర్స్ త్రివర్ణ రంగుల తో తినుబండారాలను తయారు చేయడం దేశ భక్తి భావాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. ఆగస్టు 15 సందర్భంగా కార్పొరేషన్ ఆవరణలో స్టాల్ ను ఏర్పాటు చేసి ప్రదర్శించేలా చూడాలని సీఎంహెచ్ఓ ను ఆదేశించారు. కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, ఏం ఐ ఎస్ కో– ఆర్డినేటర్ గౌతమి,వావ్ ఫీల్డ్ కో ఆర్డినేటర్స్ పవన్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎగువ మానేరు ప్రాజెక్ట్ పరిశీలన

- ప్రస్తుత నీటి నిలువ, ఇన్‌ఫ్లో తదితర అంశాలపై కలెక్టర్, ఎస్పీ ఆరా

**వేద న్యూస్, గంభీరావుపేట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితేతో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు లో నీటి నిలువ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత ఉందో? అని నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం రెండు టీఎంసీలని ప్రస్తుతం 1.3 టీఎంసి నీళ్లు ఉన్నాయని ఎగువ నుంచి 400 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లోగా వస్తుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వరద ఇలాగే కొనసాగితే పది రోజుల్లో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుతుందని వారు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో మొత్తం 13 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తుందని, ఎడమ కాలువ కింద 700 ఎకరాలు, కుడికాలువ కింద 12 వేలకు పైన ఎకరాలు సాగు అవుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డ్యామ్ గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమయంతో అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. డ్యామ్ పూర్తిస్థాయిలో నిండితే ఎక్కువైన నీటిని కాలువల ద్వారా విడుదల చేయాలని సూచించారు.ఇక్కడ జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, ఈఈ ప్రశాంత్ కుమార్, నర్సింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**వేద న్యూస్, చొప్పదండి:**

పట్టణంలోని గీత విద్యాలయం పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పాఠశాల డైరెక్టర్ లింగారావు మాట్లాడుతూ శ్రీకృష్ణుడు భగవద్గీతలో అర్జునుడికి మార్గదర్శకంగా ఉపదేశించిన మాటలలో కొన్నింటిని.. ధర్మ నిర్వహణ, ధర్మం, జ్ఞానం మొదలైన విషయాల గురించి చెప్పారు. ప్రతి ఒక్కరూ అదే మార్గంలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో చైర్మన్ ఆనంద రెడ్డి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కాజీపేట రైల్వే స్టేషన్ ఆకస్మిక తనిఖీ



**వేద న్యూస్, కాజీపేట :**

కాజీపేట రైల్వే స్టేషన్‌లో గురువారం ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్, ఆర్‌పిఎఫ్ డాగ్ స్క్వార్డ్, కాజీపేట ఇన్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఎస్సై లవన్‌కుమార్ లు తమ సిబ్బందితో ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని.. రైల్వే ప్రాంగణమంతా ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికుల బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో కాజీపేట ఆర్పీఎఫ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బృందావన్ కాలనీకి నూతన బోర్డు ఏర్పాటు

**వేద న్యూస్, కాజీపేట :**



హనుమకొండ జిల్లా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం జిడబ్ల్యూఎంసి 63వ డివిజన్‌లో ని బృందావన్ కాలనీవాసులు నూతనంగా కాలనీ బోర్డును ఏర్పాటు చేసుకున్నారు . ఈ సందర్భంగా స్థానిక 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి గురువారం ముఖ్యఅతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి నూతన బోర్డు స్థాపన ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బృందావన్ కాలనీ ప్రెసిడెంట్ బర్ల సరోజన, మేకల రవి, భద్రయ్య, విజయ, రాయి నాసస్, కాలనీ పెద్దలు ఎండి సోనీ, బండి చందర్, సయ్యద్ షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073